# గుర్తింపులేని వైద్యవిద్యపై స్పష్టతనిచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: మనదేశంలో గుర్తింపులేని ఒక కళాశాలలో కొద్దికాలం పాటు వైద్యవిద్యను అభ్యసించి.. మిగిలిన కోర్సును విదేశాల్లోని గుర్తింపు పొందిన కళాశాల నుంచి పూర్తి చేస్తే వైద్యవృత్తి చేపట్టటానికి అర్హత సాధించినట్టేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే సదరు విద్యార్థులు ఎంసీఐ జరిపే పరీక్షలో ఉత్తీర్ణత పొందాల్సి ఉంటుందని పేర్కొంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొద్ది మంది విద్యార్థులు మనదేశంలో గుర్తింపు లేని ఒక వైద్య కళాశాలలో 18 నెలలపాటు చదివి, టాంజానియాలోని 'ఇంటర్నేషనల్ మెడికల్ అండ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ'లో మిగిలిన కోర్సును పూర్తి చేశారు. అయితే, వృత్తివైద్యునిగా తమకు ఎంసీఐ గుర్తింపునివ్వటానికి నిరాకరించటంతో వీరు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థులకు గుర్తింపునివ్వాల్సిందేనని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఎంసీఐ సుప్రీంకోర్టుకు వెళ్లింది.

21-05-2011 Eenadu